వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

ఇచ్చోడ, జూలై 11: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మండల వైద్యాధికారి సాగర్ సూచించారు. గురువారం మండలంలోని ఇస్లాంనగర్ గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 54 మందిని పరీక్షించి చికిత్స అందించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు పంపిణీ

కుట్టు మిషన్లను పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచ్

జైనథ్, జూలై 11 : కూర గ్రామంలో అవుట్ రిచ్ మ్యాప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం శిక్షణ పొందిన 17 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. దీని ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని సంస్థ కార్యకర్త ఆంధ్రయ్య తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, మాజీ సర్పంచ్ అడ్డి లత వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

ఆటాపాటలతో బోధన చేయాలి

జైనథ్, జూలై 11: అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటాపాటలతో విద్య బోధన చేయాలని ఏసీడీపీవో మిల్కా సూచించారు. గురువారం మండలంలోని బెల్గాం, బేల మండలంలోని బేల, దహిగాం, పిట్‌గాం, కోలోక్‌టెడ్ ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఆరోగ్య లక్ష్మి, స్టాకు రిజిస్టర్, పిల్లల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. అనంతరం ప్రీ స్కూల్ పిల్లలతో ఇంట్రాక్ట్ అయ్యారు. కార్యక్రమంలో సీడీపీవో నర్సమ్మ, అంగన్‌వాడీ టీచర్ సుజాత పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వీఆర్‌వోల వినతి

బైంసా, జూలై 11: భైంసాలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఎమ్మెల్యే రామారావు పటేల్‌కు గురువారం వీఆర్‌వోలు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలు రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తాలని కోరారు. ఇక్కడ సురేందర్, కైసర్ పాషా, రాజు, తదితరులు ఉన్నారు.

ఉచితంగా మందుల పంపిణీ

ముథోల్, జూలై 11 : ముథోల్‌లోని బీపీ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులను అంబులెన్స్ డ్రైవర్ గడ్డం సుభాష్ గురువారం పంపిణీ చేశారు. తన సొంత ఖర్చులతో గ్రామంలోని బీపీ ఉన్న వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు.

ఔట్‌సోర్సింగ్ కార్మికులను నియమించాలి

ఎదులాపురం, జూలై 11 : మున్సిపల్‌లో బదిలీల ద్వారా ఏర్పడిన ఖాళీలతో పాటు రెగ్యులర్ ఖాళీల్లో ఔట్‌సోర్సింగ్ కార్మికులను నియమించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి విలాస్ అన్నారు. గురువారం ఆదిలాబాద్‌లోని సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి పరిష్కరానికి ఉద్యమించాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు దేవేందర్, రాజు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

ఎస్టీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

ఎదులాపురం, జూలై 11 : జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పురుషుల డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికిగాను వివిధ కోర్సుల్లో ఖాళీ సీట్ల కోసం ఎస్టీ విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పీ లక్ష్మీప్రసన్న ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ(10), బీకాం(సీఏ)(18), బీజడ్‌సీ(6), ఎంపీసీఎస్(14), డీఎస్(16) సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్ తీసుకొని ఈ నెల 15వ తేదీలోగా కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

ఎంపీ, ఎమ్మెల్యేలకు ఆహ్వానం

ఎదులాపురం, జూలై 11 : ఆదిలాబాద్ ఎంపీ నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్‌ను ఇస్కాన్ ప్రతినిధులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ నెల 13వ తేదీన జిల్లా కేంద్రంలో ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ జగన్నాథుని రథయాత్ర మహోత్సవం కార్యక్రమానికి హాజరుకావాలని ఎంపీ, ఎమ్మెల్యేను వారు ఆహ్వాన పత్రం అందజేశారు. ఆహ్వానించిన వారిలో ప్రేమ నర్తనదాస్, విష్ణువర్ధన్ యాదవ్ ,నారాయణరెడ్డి ఉన్నారు.

వైకుంఠధామం పనులు పూర్తి చేయాలి

నిర్మల్ అర్బన్, జూలై 11 : నిర్మల్‌లోని శివాజీచౌక్‌లో గల వైకుంఠధామం నిర్మాణ పనులు సత్వరమే పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అధికారులను ఆదేశించారు. గురువారం వైకుంఠధామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను కౌన్సిలర్‌తో కలిసి పరిశీలించారు. పనుల్లో నాణ్యతను పాటించాలని సూచించారు. ఆయన వెంట కౌన్సిలర్ పూదరి రాజేశ్వర్, నాయకులు పోశెట్టి, నర్సాగౌడ్, అన్వర్ పాషా, శంకర్‌పతి ఉన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ఇచ్చోడ, జూలై 11 : విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చెడు వ్యసనలకు వెళ్లి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని యాంటి డ్రగ్స్ కమిటీ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ అడ్వైజర్ శ్రీకాంత్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గణేశ్ కుమార్, ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ సత్యనారాయణ, ఆఫీసర్ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

జనాభా నియంత్రణతోనే దేశం అభివృద్ధి

- ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్

ఎదులాపురం : మాట్లాడుతున్న ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్

ఎదులాపురం, జూలై 11 : జనాభా నియంత్రణతోనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ పేర్కొన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో కార్యాలయ సమావేశ మందిరంలో వైద్యసిబ్బంది, ఆశ కార్యకర్తలు, ఏఎన్ ఎంలతో కలిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిమిత కుటుంబంతోనే ఆ కుటుంబం యొక్క ఆర్థిక పరిస్థితి, ఆర్థిక అభివృద్ధి తోడ్పడుతుందని పేర్కొన్నారు. రిమ్స్, ఉట్నూర్, బోథ్ సీహెచ్‌సీ కేంద్రాల్లో కుటుంబ నియంత్ర ఆపరేషన్ చేస్తున్నారని తెలిపారు . కాగా ఆదిలాబాద్ రిమ్స్‌లో ప్రతి రోజూ పది కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఇందులో ప్రత్యేక ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కుటుంబ నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రోత్సహిస్తున్న వైద్యసిబ్బందికి నగదు బహుతులు అందజేయడం జరిగిందన్నారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన, రిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ విజయ సారథి, గణంక అధికారి బ్రహ్మానందరెడ్డి, డీపీఎంవో అనిల్ కుమార్, మాస్ మీడియా అధికారి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

నిర్మల్: ర్యాలీ లో పాల్గొన్న డీఎంహెచ్‌వో, వైద్య సిబ్బంది

నిర్మల్ చైన్‌గేట్, జూలై 11 : జనాభా నియంత్రణతోనే అభివృద్ధి సాధ్యమని జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్ అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నిర్మల్‌లో గురువారం ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ అధిక జనాభా వల్ల కలిగే సమస్యలను ప్రజలకు వివరించారు. జనాభా నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. జనాభా నియంత్రణకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అనేక సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్యాధికారి రాజేందర్, కార్యక్రమ అధికారి డా.శ్రీనివాస్, మీడియా విస్తరణాధికారి రవీందర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీ చేయాలి

శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న వారితో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ ఖమార్ అహ్మద్

ఎదులాపురం, జూలై 11 : ఆదిలాబాద్‌లో గుర్తించిన 35 శిథిలావస్థలో ఉన్న ఇండ్లను వెంటనే ఖాళీ చేసి వేరే ఇండ్లలో వెళ్లాలని మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ హెచ్చరించారు. గురువారం పట్టణంలోని అశోక్ రోడ్డులో శిథిలావస్థలో ఉండి పడిపోవడానికి సిద్ధంగా ఉన్న ఇండ్లు, షాపులను పరిశీలించారు. అందులో ఉన్న వారు వెంటనే ఖాళీచేయాలన్నారు. భారీ వర్షాలతో ఇండ్లు కూలీ ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. శిథిలావస్థలో ఇండ్లలో ఉన్న వారు మూడు రోజులు గడువు కావాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. కచ్చితంగా మూడు రోజుల్లో ఖాళీ చేసుకోవాలన్నారు లేకపోతే మున్సిపల్ శాఖ తరపున ఇండ్లకు తాళాలు వేస్తామని హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ వెంట సిబ్బంది ఉన్నారు.

పాత కూరగాయల మార్కెట్ యార్డు తనిఖీ

ఆదిలాబాద్‌లోని పాత కూరగాయల మార్కెట్ యార్డును ఎమ్మెల్యే పాయల్ శంకర్, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్‌తో కలిసి తనిఖీ చేశారు. శిథిలావస్థకు చేరుకున్న మార్కెట్ యార్డును పూర్తిగా కూల్చివేయడంతో పాటు అక్కడ నూతన మార్కెట్ యార్డును నిర్మిస్తామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయిస్తున్న కౌన్సిలర్, విద్యుత్ అధికారులు

వార్డులో అన్ని రకాల అభివృద్ధి

బైంసా, జూలై 11: వార్డులో అన్ని రకాల అభివృద్ధి చేస్తామని మున్సిపల్ కౌన్సిలర్ అమీర్ హైమద్ అన్నారు. గురువారం పట్టణంలోని ఓవైసీనగర్‌లోని 5వ వార్డులో ట్రాన్స్ ఫార్మర్ షిఫ్టింగ్‌ను ఏర్పాటు చేసి మాట్లాడారు. అంతేగా కుండా వార్డులో ఏ సమస్యలున్నా తమ దృష్టికి తీసుకవస్తే వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఆయన వెంట ఏఈ మోహన్, లైన్‌మెన్ కిషన్, నాయకులు అజం బీన్, రావుఫ్, తదితరులు ఉన్నారు.

పరీక్షల కంటే జీవితం విలువైంది

బోథ్ : మాట్లాడుతున్న క్లినకల్ సైకాలజిస్ట్ శ్రీకాంత్

బోథ్, జూలై 11 : విద్యార్థులు పరీక్షల సమయంలో భయాందోళనకు గురికావొద్దని, వాటికంటే జీవితం విలువైందని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం క్లినకల్ సైకాలజిస్ట్ శ్రీకాంత్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసు నుంచే క్రమశిక్షణ అలవార్చుకోవాలని తెలిపారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, ఒక లక్ష్యాన్ని ఏర్పర్చుకొని కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శంకర్, అధ్యాపక బృందం, సోషల్ వర్కర్ చిరంజీవి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒత్తిడిని జయించాలి

నేరడిగొండ, జూలై 11 : విద్యార్థులు ఒత్తిడి జయించి విజయాలను పొందాలని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం క్లినకల్ సైకాలజిస్ట్ శ్రీకాంత్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు, దూమపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మానసిక దృఢత్వం ముఖ్యమని, ఆత్మహత్యలు వంటి ఆలోచనలకు దూరంగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శబానా తర్నం, అధ్యాపక బృందం, సోషల్ వర్కర్ చిరంజీవి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తా

నివాళులర్పిస్తున్న తెలంగాణ గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక్ తిరుపతి

ఇంద్రవెల్లి, జూలై 11: రాష్ట్రంలోని ఆదివాసీ గిరిజనులకు గిరిజన సంక్షేమ శాఖతో పాటు కార్పొరేషన్ ద్వారా అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తనవంతుగా కృషి చేస్తానని తెలంగాణ గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక్ తిరుపతి అన్నారు. గురువారం ఇంద్రవెల్లిలోని అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం కేస్లాపూర్ నాగోబా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ గిరిజనులను అన్ని విధాలుగా ఆదుకోవడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా ప్రధానకార్యదర్శి వెట్టి మనోజ్, తుడుందెబ్బ మండలాధ్యక్షుడు జుగ్నాక్ భరత్, ఇంద్రాదేవి ఆలయ కమిటీ చైర్మన్ చాహకటి నాగోరావ్, నాయకులు సోయం రాందాస్, భరత్, హన్మాంత్, జాలిమ్‌షావ్, పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

దోమల నివారణకు పిచికారీ

నర్సాపూర్(జీ),జూలై 11: మండలంలోని చాక్‌పల్లి గ్రామంలో గురువారం యాంటీ లార్వా బయో స్ప్రే పిచికారీ చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి నరేశ్ కుమార్ సూచించారు. అంటువ్యాదులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది, మల్టీపర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.

శిశు మందిరాలు సంస్కృతికి నిలయాలు

బైంసా, జూలై 11: శిశు మందిరాలు సంస్కృతికి నిలయాలని శిశు మందిర్ పాఠశాలల ప్రాంత సంఘటన మంత్రి పతకమురి శ్రీనివాస్ రావు అన్నారు. గురువారం పట్టణంలోని శిశు మందిర్ కమిటీ, పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి, విద్య విషయాలు, భౌతిక వనరులు సమకూర్చుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో వేణుమాధవ్, కట్ట నాగాచారి, రాజేశ్వర్, కిషన్, ఆయా పాఠశాలల అధ్యక్షులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాస్

పొన్నారి గ్రామవాసికి డాక్టరేట్

సాయికిరణ్

తాంసి, జూలై 11: పొన్నారి గ్రామానికి చెందిన పాలిపెల్లి సాయికిరణ్‌కు ఉత్తర ప్రదేశ్ లోని గ్లోకల్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. అదే యూనివర్సిటీ జంతుశాస్త్ర విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బస్సిధర్ సింగ్ పర్యవేక్షణలో టెంపోరల్ చెంజెస్ ఇన్ సాయిల్ మైక్రోబియల్ డైవర్సిటీ ఇన్ ఫెస్టిసైడ్ ఎక్స్‌పోజుడ్ అగ్రికల్చర్ ఇన్విరాన్‌మెంట్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకు ఆయన డాక్టరేట్ సాధించినట్లు తెలిపారు. గ్రామస్తులతో పాటు మాజీ వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ రఘు, మాజీ సర్పంచ్ అండె అశోక్, సాయికిరణ్‌ను అతని తల్లిదండ్రులను అభినందించారు.

వివాహిత ఆత్మహత్య

కుభీర్, జూలై 11: మండలంలోని జాంగాం గ్రామంలో మహారాష్ట్ర ధర్మాబాద్ తాలూకాలోని విలేగాంవ్ గ్రామానికి చెందిన జారోడ్ నాగేశ్వరి(22) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. కుభీర్ ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగేశ్వరి భర్త లక్ష్మణ్ ఇద్దరు గొడవ పడి ఆరు నెలల క్రితం పుట్టింటికి(జాంగాం) వచ్చి తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. ఈ క్రమంలో తండ్రి గంట ముత్తన్న గత సోమవారం పండరీపురం దైవదర్శనానికి వెళ్లాడు. ఫోన్ ఎక్కువగా మాట్లాడుతున్నావని తల్లి ఇంట్లో మందలించడంతో మనస్తాపానికి గురైన నాగేశ్వరి బుధవారం సాయంత్రం ఇంటి నుంచి కుభీర్ వెళ్తున్నాని చెప్పి వెళ్లింది. మార్గమధ్యంలో పురుగుల మందు తాగి విగతజీవిగా పడి ఉండడాన్ని గమనించిన గ్రామస్తులు కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. వారు భైంసా ధవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. మృతురాలికి రెండేళ్ల కుమారుడు ఉన్నాడు. తండ్రి ఫిర్యాదు మేరు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

Notice to Show Cause (General form)
IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE AT NIRMAL
I.A No.79 of 2024
In
O.S.No.10 of 2019

Between:
Smt.Keerthi Laxmi Narsu
...Petitioner/Plaintiff
AND
Polaveni Laxmi Narsaiah and Others
... Respondents/Defendants
AND
Polaboyina Srinivas and others
....Proposed Party/Respondents

To,
1. Polaboyina Veena D/o. Late. P.Bhemeshwar Occ: House hold R/o.Khanapur Dist. Nirmal.
2. Polaboyina Vanitha D/o.Late P.Bhemeshwar, Occ: House hold R/o. Khanapur Dist. Nirmal.
3. Plaboyina Sruthi D/o. Late. P.Peddulu, Occ: House hold R/o.Khanapur Dist. Nirmal.
4. Polaboyina Sreja D/o.Late. P.Peddulu Occ: House hold R/o.Khanapur Dist. Nirmal
5. Polaboyina @ Sunkari Bheemavva D/o. Late Bheema Narsaiah (W/o.Pothanna) Occ:House hold R/o.Koutla
6. Polaboyina @ Salkam. Bheema Narsavva D/o. Late P.Bheema Narsaiah, (W/o.Salkam Gangaram) R/o. Koutla R/m Khanapur Dist. Nirmal.
7. Polaboyina @ Nerati Posani D/o. Late P. Bheema Narsaiah, (W/o. Ganganna) Occ: House hold, R/o. Lingapur Dist. Nirmal.

Whereas as the above named petitioners/ plaintiffs filed a petition for Under Order I Rule 10, the above said I.A. No.79/2024 posted for appearance of the respondents as above cited but the notices to the respondents could not served hence the respondents hereby wanted to appear in this court in person or by a pleader duly instructed on the 19-07-2024 at 10-30 A.M. to show cause of against the application failing which said application will be heard and determined ex-parte.

Sd/- D.RAJASHEKHAR, Advocate
Nirmal, Cell: 7386416668

పాఠశాలకు ఉపాధ్యాయుడి నియామకం

ఉపాధ్యాయుడిని శాలువాతో సన్మానిస్తున్న నాయకులు, గ్రామస్తులు

సారంగాపూర్, జూలై 11: మండలంలోని దుర్గానగర్‌తండాలో పాఠశాల భవనం, ఉపాధ్యాయులు లేక విద్యార్థులు కాలినడక చుట్టు ప్రక్కల గ్రామాల పాఠశాలలకు వెళ్లి చదువుకుంటున్నారు. అయితే తండా వాసులు కొద్ది రోజుల క్రితం ఉపాధ్యాయుడిని నియమించాలని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డిని దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే విద్యాశాఖ అధికారులతో మాట్లాడి ఒక ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్ కింద గురువారం తండాకు నియమించారు. ఉపాధ్యాయుడిని నియమించడంపై తండా వాసులు ఎమ్మెలే మహేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ నాయకులు రాంశంకర్‌రెడ్డి, సాహెబ్‌రావు, గంగారెడ్డి, చెన్నరాజేశ్వర్, తిరుమలచారి, శివరాం, రూప్‌సింగ్, గోకుల్, సంతోష్, అంబాజీ, రామ్‌రావ్‌నాయక్, బాలులాల్ పాల్గొన్నారు.

నేడు మండలానికి ఎమ్మెల్యే రాక

తలమడుగు, జూలై 11 : మండలంలోని చర్లపల్లి గ్రామంలో సవారీ షెడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే జాదవ్ అనిల్ శుక్రవారం రానున్నట్లు బీఆర్ఎస్ మండల కన్వీనర్ తోట వెంకటేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

పాఠశాలలో నాణేల ప్రదర్శన

బోథ్, జూలై 11 : సోనాలలోని ఉషోదయ పాఠశాలలో గురువారం 40 దేశాల కరెన్సీ, నాణేలు ప్రదర్శించారు. ఆయా సందర్భాల్లో విడుదల చేసిన మహనీయుల, జయంతి, వర్ధంతిలా నాణేలు, నిజాం నాటి నాణేలు, బ్రిటిష్ వారి నాణేలు, మొగల్ పాలకుల అక్బర్ నాటి రాగి నాణేలను విద్యార్థులకు వివరించా రు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ బాశెట్టి మాట్లాడుతూ చరిత్రను నాణేల ద్వారా భావితరాలకు అందించడమే తన ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఇర్ల గంగాధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

తలమడుగు, జూలై 11 : మండలంలోని కజ్జర్ల ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు బీ లలిత, సీ రాజు, ఇ నగేశ్, ఎస్ చిన్నయ్యను కాంప్లెక్స్ హెచ్ఎం, ఖోడద్ ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి శాలువాలతో సన్మానించారు. బదిలీపై పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు ఘన స్వాగతం పలికారు. బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులకు వాటర్ బాటిళ్లు అందజేశారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి సుజాత్ ఖాన్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారావ్, మాజీ సర్పంచ్ వెంకటమ్మ కిరణ్, మాజీ ఎంపీటీసీ గోదావరి కమలాకర్, పాఠశాల చైర్మన్ కిష్టమ్మ, పీఆర్టీయూటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి

సాయిబాబా ఆలయంలో జిల్లా జడ్జి ప్రత్యేక పూజలు



జిల్లా జడ్జిని సన్మానిస్తున్న అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి

నిర్మల్ చైన్‌గేట్, జూలై 11: నిర్మల్‌లోని సాయిబాబా ఆలయంలో జిల్లా జడ్జి కర్ణకుమార్ గురువారం ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం సాయిదీక్ష సేవా సమితి అధ్యక్షుడు లక్కడి జగన్మోహన్‌రెడ్డి శాలువాతో సన్మానించి ప్రసాదాలు అందజేశారు.

పోలీసులకు అవగాహన

బోటులో ప్రయాణిస్తున్న ఏఎస్పీ అవినాశ్ కుమార్

భైంసా, జూలై 11 : పట్టణంలోని గడ్డెన్నవాగు ప్రాజెక్టులో వరదలు వచ్చినప్పుడు ఏవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలో గురువారం ఏఎస్పీ అవినాశ్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి విపత్తులలో ప్రజలకు తక్షణ సాయం కోసం ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు ఎప్పుడు అందుబాటులో ఉంటాయని వారు ధైర్యసాహసాలు చేసి ముందుకెళ్తుంటారన్నారు. వర్షాకాలంలో పరిసర ప్రాంతాల్లో వరద వచ్చినప్పుడు చిక్కుకున్న ప్రజలను ఏవిధంగా కాపాడాలో దానిపై, సహాయక చర్యలపై పోలీసులకు అవగాహన కల్పించారు. ఇందులో పట్టణ సీఐ రాజారెడ్డి, పోలీసు సిబ్బంది, ఎన్‌డీఆర్ఎఫ్ బృందం పాల్గొన్నారు.

ఇంజినీర్ల దినోత్సవం

నివాళులర్పిస్తున్న అసోసియేషన్ సభ్యులు

ఎదులాపురం, జూలై 11 : నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ జయంతి సందర్భంగా ఆదిలాబాద్‌లో తెలంగాణ ఇంజినీర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని అర్కిటెక్ట్స్ ఇంజినీర్స్ అండ్ ఎల్‌టీపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో యూనియన్ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు అన్నదానం జగదీశ్వర్, కోశాధికారి వేదంత్ కొమ్మవార్, ఉపాధ్యక్షుడు సయ్యద్ సాబీర్‌అలీ, అబ్దుల్‌రబ్, బత్తుల శ్రీనివాస్, బండారి విజయ్, రాజు, అల్మాస్‌ఖాన్, శుజాజుద్దీన్ పాల్గొన్నారు.

న్యాయవాదులపై దురుసుగా ప్రవర్తిసే ఊరుకొం

ఎదులాపురం, జూలై 11 : న్యాయవాదులపై పోలీసులు దురుసుగా ప్రవర్తిస్తే ఊరుకునేది లేదని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్రాల నగేశ్ హెచ్చరించారు. సిద్దిపేటకు చెందిన న్యాయవాది రవి కుమార్ పూచికత్త పత్రాలను సమర్పించేందుకు అక్కడి పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా పోలీసులు ఆయనతో దురుసుగా ప్రవర్తించి తప్పుడు కేసు పెట్టడాన్ని నిరసిస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం ఆదిలాబాద్‌లో ఆందోళన చేపట్టారు. ఇలాంటి ఘటనలు పురరావృతం కాకుండా చూడాలన్నారు. లేని పక్షంలో తీవ్ర పరిణామలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సంతోష్, న్యాయవాదుల పాల్గొన్నారు.

న్యాయవాదులు విధులు బహిష్కరణ

నిర్మల్ అర్బన్, జూలై 11 : నిర్మల్‌లోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం న్యాయవాదులు